ప్రకాశం జిల్లా తేది:18.08.2022

## నెల వారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

ప్రణాళికాబద్ధమైన వ్యూహంతో పెండింగ్ కేసులను తగ్గించాలి: జిల్లా ఎస్పీ గారు

నాణ్యమైన దర్యాప్తు విధానాన్ని అవలంబిస్తూ కేసులను త్వరితగతిన ఛేదించాలి: జిల్లా ఎస్పీ గారు

సాంకేతిక వినియోగిస్తూ సైబర్ నేరాలను డిటెక్ట్ చెయ్యాలి: జిల్లా ఎస్పీ గారు.

స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారి పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేయాలి: జిల్లా ఎస్పీ గారు

ఈ రోజు ఎస్పీ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు నేర నియంత్రణ, నేరాల ఛేదించుట మరియు శాంతి భద్రతలకు సంబంధించి అధికారులకు పలు కీలక సూచనలు మరియు మెళకువలను తెలియజేసారు.

ఎస్పీ గారు ప్రత్యేకంగా దర్యాప్తులో ఉన్న హత్య, ప్రాపర్టీ, 174 Cr.P.C కేసులు, క్రైమ్ అగనెస్ట్ ఉమన్, POCSO /రేప్ , గర్ల్ మిస్సింగ్ కేసులు, చీటింగ్, సైబర్ నేరాలు, NDPS మరియు పెండింగ్ లో ఉన్న కేసులపై గురించి సమీక్ష చేశారు.

అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా గ్రేవ్ మరియు నాన్ గ్రేవ్ నేరాల తీరుతెన్నులు, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, పెండింగ్ కేసులు, నేరస్తుల అరెస్టు మొదలైన అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి ఆయా కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.

ప్రణాళిక బద్ధంగా యూఐ కేసులను తగ్గించుకోవాలని, మర్డర్, రేప్ వంటి నేరాలలో నాణ్యమైన దర్యాప్తు చేసి నిందితులపై కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసి తగిన సాక్ష్యాధారాలతో నేరస్తులకు శిక్ష పడే విధంగా చేయాలని, మహిళలపై జరిగే నేరాలను నియంత్రనుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గుర్తు తెలియని మృతుదేహాలను త్వరితగతిన గుర్తించాలని అన్నారు. కేసులలో ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్సు ను త్వరగా ఫోరెన్సిక్ వింగ్ నుండి త్వరగా తెప్పించుకోవాలన్నారు.

ప్రాపర్టీ నేరాలు జరగకుండా పాత నేరస్థులపై నిఘా పెట్టాలని, ప్రత్యేక బృందాల ద్వారా నిందితులను త్వరగా పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేయాలని, దొంగతనాలు, దోపిడీలు తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. చీటింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.

రోడ్డు పరమాదాలు నివారణకు ఉత్తమ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలను కట్టడికి నిఘా వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని, గంజాయి, గుట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఉక్కుపాదం మోపాలని సూచించారు.

సైబర్ నేరాలపై పిర్యాదులు అందిన వెంటనే స్పందించి వాటిని సాంకేతికతో సాయంతో ఛేదించాలని, నగదు కోల్పోయిన బాధితులకు న్యాయం చెయ్యాలని,  వివిధ రకాల సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై పిర్యాదు చేయుటకు 1930 గురించి అందరికి తెలిసేలా చెయ్యాలని సూచించారు.

లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో కృషి చేసిన పోలీసు అధికారులను మరియు సిబ్బందిని అభినందించి, ఇదే స్పూర్తితో భవిష్యత్తులో ఇంకా బాగా పని చేయాలన్నారు.

స్టేషన్ల పరిధిలో నమోదయ్యే కేసుల ఎఫ్ఐఆర్ నమోదు దగ్గరనుండి ఫైనల్ చార్జిషీట్ నమోదు అయ్యేంతవరకు, CCTNS లో ప్రతి ఒక్క రికార్డును నమోదు చేస్తున్న విధానాన్ని ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు.

స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారి పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ప్రజలు మెచ్చే విధంగా ఫ్రెండ్లీ  పోలీసింగ్ చేస్తూ ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్)కె. నాగేశ్వరరావు, ASP (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, SEB ASP యన్.సూర్యచంద్ర రావు, AR ASP అశోక్ బాబు, DSB DSP బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, దర్శి నారాయణ స్వామి రెడ్డి, మార్కాపురం డిఎస్పీ కిషోర్ కుమార్, డీటీసి డిఎస్పీ రామకృష్ణ, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మల్లికార్జున రావు,  DCRB  సిఐ యన్.శ్రీకాంత్ బాబు, లీగల్ అడ్వైజర్ వేణు గోపాల్ మరియు తదితరులు పాల్గొన్నారు.




PRAKASAM
POLICE







